విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 2 మార్చి 2025 8 పేజీలు

విశాలాంధ్ర-పులివెందుల:

అదిగో ఇదిగో అంటూ కాస్త కాలం పూర్తవగానే వేసవి రానే వచ్చింది.. నిమిషాలు గంటలై.. గంటలు వారాలై.. వారాలు నెలలై ఇలా ఏడాది కాలం ముగియడంతో వేసవి కూడా ప్రారంభమైంది. ఈ వేసవి ఇప్పుడిప్పుడే మొదలైంది. శివరాత్రి పండుగ ముగిసిందో లేదో ఎండలు తారెత్తిస్తున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 8 గంటలు నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది. తీవ్రమైన ఎండలకు అటు రైతులు ఇటు వ్యవసాయ కూలీలు మరోవైపు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పుడే ఎండ తీవ్రత ఇలా ఉంటే ముమ్ముందు ఎలా ఉంటుందోనన్న ఆందోళన కనిపిస్తోంది.

తారెత్తిస్తున్న ఎండలు

- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

2

కడప జిల్లాపై కక్ష సాధింపుతోనే...

నిధుల కేటాయింపులో వివక్షత

- బడ్జెట్ కేటాయింపుల్లో కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనే లేదు
- కోటిరెడ్డి సర్కిల్ వద్ద ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

- వార్త మెయిన్‌పేజీలో

శ్రీకోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

- టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 06 నుంచి 15వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు వెల్లడించారు. టిటిడి అధికారులు, కడప జిల్లా కలెక్టర్ , ఎస్పీలతో కలసి ఆలయ పరిసరాలు, కల్యాణ వేదిక ప్రాంతాలను శనివారం పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, మార్చి చివరి నాటికి ఆలయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, కల్యాణ వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. కడప జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు.

2

రాజంపేట సబ్ జైల్లో...

పోసాని హైడ్రామా

- వైద్య పరీక్షలు చేయాలనే కోరడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి
- అనంతరం మెరుగైన వైద్యం కోసం రిమ్స్ కు తరలింపు
- పోసానికి అనారోగ్య సమస్యలు లేవని తేల్చి చెప్పిన వైద్యులు
- వైద్య పరీక్షలు అనంతరం రాజంపేట సబ్ జైల్ కు
- మీడియా సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రాజంపేట: అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలులో రిమాండ్ లో వున్న వై.ఎస్.ఆర్.సి.పి నాయకుడు, సినీనటుడు పోసాని కృష్ణమురళిని ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ వికాస్ పరీక్షించేందుకు వెళ్లారు. ఆ సమయంలో తనకు ఛాతిలో నొప్పిగా వుందని కొన్ని టెస్టులు చేయించు కోవాల్సి వుందని పోసాని డాక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డాక్టర్ వికాస్

2

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని

ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - రాయచోటి: అన్నమయ్య జిల్లాలో మార్చి 08న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వివిధ శాఖల అధికారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోజున జరగబోయే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిడి ఐసిడిఎస్, పిడి డిఆర్డిఏ

2

కారెత్తిస్తున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి) విపరీతమైన ఎండలకు తిరిగితే డయేరియా వ్యాధి (వీరేచనాలు) ప్రబలే అవకాశం ఉన్నట్లు వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలో కూడా దప్పిక కూడా ఎక్కువగా ఉంటుంది. సరిపడు నీరు తీసుకొనకపోతే వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నట్లు కూడా వైద్యులు వెల్లడించారు. వేసవికాలం అనేది నాలుగు సమశీతోష్ణ కాలాల్లో వెచ్చని కాలంగా చెప్పవచ్చు, ఇది వసంతఋతువు, ఆకురాలే కాలం మధ్య వస్తుంది. ఈ కాలంలో ఎక్కువ గంటలు వెలుతురు (పగళ్లు), తక్కువ గంటలు చీకటి (రాత్రిళ్లు) వుంటుంది . ఈ కాలాలు ఖగోళ శాస్త్రం, ప్రాంతీయ వాతావరణ శాస్త్రంపై ఆధారపడి వేర్వేరు ప్రాంతాలలో వేర్వేరు తేదీల్లో ప్రారంభమవుతాయి. అయితే, భూమి దక్షిణ అర్ధగోళం వేసవి కాలమైనప్పుడు, ఉత్తర అర్ధగోళంలో శీతాకాలం వస్తుంది, దీనికి వ్యతిరేకంగా జరుగుతుంది. ఉష్ణమండలీయ, ఉపఉష్ణమండలీయ ప్రాంతాల్లో, వేసవి కాలం సమయంలో ఆర్ద్ర కాలం సంభవిస్తుంది. వేసవికాలంలో ఉష్ణమండలీయ తుఫానులు పెరిగి, ఉష్ణమండలీయ, ఉప ఉష్ణమండలీయ సముద్రాల్లో తిరుగుతాయి. వేసవి కాలంలో వాతావరణం వేడిగా, తేమగా, పొడిగా ఉంటుంది. భూమి సూర్యుని వైపు వంగి ఉండటం వల్ల కొన్ని ప్రదేశాలలో ఉష్ణోగ్రతలు చాలా ఎక్కువగా పెరుగుతాయి. వేసవిలో సూర్యుడు ప్రకాశవంతంగా ప్రకాశిస్తాడు. వేసవిలో మనకు అనేక కాలానుగుణ పండ్లు కూరగాయలు లభిస్తాయి. ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రోజుకు కనీసం 4 లేదా 5 లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి. ఒంటికి వదులుగా ఉండే దుస్తులు ధరించాలి. ఎండలో ప్రయాణించే వారు గొడుగు, హెల్మెట్, గౌజ్లు వాడాలి. తీసుకునే ఆహారంలో తగినంత ఉప్పు, నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలి. ఇలా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటే వేసవి నుంచి ఉపశమనం పొందవచ్చు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలన

(మొదటి పేజీ తరువాయి) ప్రతి 15 రోజులకోసారి పనుల ప్రగతిని సమీక్షిస్తానని చెప్పారు. బ్రహ్మోత్సవాలపై ప్రచార రథాల ద్వారా కడప, అన్నమయ్య జిల్లా ప్రధాన పట్టణాలతోపాటు ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ ప్రకారం పూర్తి చేయాలని , భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టాలని ఇంజనీరింగ్, తదితర శాఖ అధికారులను ఆదేశించారు.

ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణం : ఈవో

ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వేడుకగా నిర్వహించే ఈ కల్యాణానికి లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో టిటిడి అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఒంటిమిట్ట ఆలయం పరిసరాలు, కల్యాణ వేదిక సమీపంలో ట్రాఫిక్, భద్రతా, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిక, స్వామివారి తలంబ్రాలు పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వేసవి నేపథ్యంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కలెక్టర్ డా. చెరుకూరి శ్రీధర్, ఎస్పీ ఈజీ అశోక్ కుమార్,డిఆర్వో శ్రీ విశ్వేశ్వర నాయుడు, టిటిడి సిఈ సత్యనారాయణ, ఎస్ఈ (ఎలక్ట్రికల్) శ్రీ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఈవో పి.వి.నటేష్ బాబు, విజిఓ సదాలక్ష్మి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి) తదితర శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో మహిళలకు ప్రభుత్వం నుంచి డిఆర్ డిఏ, మెప్మా, ఎస్సీ కార్పొరేషన్, పరిశ్రమల శాఖ, నైపుణ్య అభివృద్ధి, తదితర శాఖల నుండి ఎన్నో రకాల సంక్షేమ, చేయూతనిచ్చే పథకాలు అమలు అవుతున్నాయని, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలు జిల్లాలో మరింతమంది మహిళలకు చేరువయ్యేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పిడిఐసిడిఎస్ రమాదేవి మాట్లాడుతూ మార్చి 01 నుండి 08 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమాల వివరాలు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలు నియామకాలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న దాదాగాంధీ



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎదురుచూస్తున్న మున్సిపాలిటీ, మండల అధ్యక్షుల నియామకాలను శనివారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీ ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నియమించిన నాయకులందరు నిబద్ధతతో పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులు ఆయా మున్సిపాలిటీలు, మండలంలో ఉన్న సమస్యలపై సమగ్ర అవగాహన కల్పించుకొని సమస్యలను తమ దృష్టికి తెస్తే త్వరితగతిన సమస్యల పరిష్కారంపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు నియామక పత్రాలు అందుకున్న వారికి సూచించారు. ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న నాయకులు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అఫ్జల్‌ఖాన్, నియోజకవర్గాల కోఆర్డినేటర్లు బండి జకరయ్య, ధృవకుమార్‌రెడ్డి, ఇర్ఫాన్‌బాష, శివమోహన్‌రెడ్డి, చాపాటి సుధాకర్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పోసాని హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి) రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ఇ.సి.జి, బ్లడ్ టెస్ట్ లు చేసి నార్మల్ గా వున్నట్లు చెప్పారు. అయితే తాను కార్పొరేట్ వైద్య పరీక్షలు చేయించు కోవాలని డాక్టర్ ను కోరడంతో పోసాని ని రిమ్స్ లో 2డి , ఏకో పరీక్షలు నిర్వహించేందుకు రిమ్స్ లోని గుండె నిపుణుల వద్దకు తరలించినట్లు డాక్టర్ తెలిపారు. కడప రిమ్స్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు చేసిన అనంతరం పోసానికి ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని రైల్వేకోడూరు సిఐ వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో తెలిపారు. అనంతరం కడప రిమ్స్ హాస్పిటల్ నుండి రాజంపేట సబ్ జైల్ కు తీసుకురానున్నారు. ఈ క్రమంలోనే పోసానికి బెయిల్ ఇవ్వాలని రైల్వేకోడూరులో ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇవాళ, రేపు సెలవు కావడంతో సోమవారం విచారణ జరిగే అవకాశం వుంది. కాగా సోమవారమే పోలీసులు పి.టి వారెంట్ వేయనున్నట్లు తెలిసింది.

పోసాని ఆరోగ్యం సరిగా లేదు: ఎమ్మెల్యే ఆకేపాటి...

రాజంపేట సబ్ జైలులో రిమాండ్ లో వున్న వై.సి.పి నాయకుడు, సినీనటుడు పోసాని కృష్ణమురళిని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ములాఖాత్ లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పోసాని అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలిపారు. మరో వైపు ములాఖత్ కోసం రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే పెట్టుకున్న విజ్ఞప్తిని జైలు అధికారులు తిరస్కరించారు. దీంతో సబ్ జైలర్ మల్ రెడ్డి పై కొరముట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.రాజంపేట ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే కొరముట్ల రాక ముందే జైలుకు వెళ్లి పోసానిని ములాఖత్ ద్వార కలిశారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య నెలకొన్న విబేదాలు బహిర్గతం అయ్యాయని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి.జైలులో వున్న ఖైదీలను పరామర్సించేందుకు వారంలో రెండు సార్లు ములాఖత్ అవకాశాలు ఇస్తారు.నిన్న పోసాని స్నేహితుడు ములాఖత్ లో పరామర్శించగా, శనివారం రాజంపేట ఎమ్మెల్యే ములాఖాత్ లో పరామర్శించారు. శుక్రవారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పోసాని కలిసేందుకు అనుమతి పొందారు. జైలు అదికారులు ఇచ్చిన అనుమతి మేరకు ఆకేపాటి శనివారం జైలుకు వద్దకు వచ్చారు.ఆ సమయంలో జైలు సూపరింటెండెంట్ మల్ రెడ్డి రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కూడ వస్తారని, వారంలో రెండు ములాఖాత్ మాత్రమే వుంటాయని ఇరువురు కలసి పోవాలని ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని సూపరింటెండెంట్ కోరారు. అయితే ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ములాఖాత్ కు వెళ్లారు. ఆ తర్వాత ములాఖత్ కు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కొరముట్లను జైలు సూపరింటెండెంట్ ములాఖాత్ కు అనుమతించ లేదు. వారంలో రెండు ములాఖత్ లు వుంటాయని ఇప్పటికే అయిపోయాయని సోమవారం రావాల్సిందిగా సూపరింటెండెంట్ మాజీ ఎమ్మెల్యేను కోరారు. దీంతో ఆగ్రహించిన మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు జైలు సూపరింటెండెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీనివాసులు మాట్లాడుతూ తనను ఎందుకు అనుమతి ఇవ్వవంటూ జైలు సూపరింటెండెంట్ తో వాగ్వివాదానికి దిగారు. నా నియోజకవర్గంలో అరెస్టు అయిన వ్యక్తిని పరామర్శించేందుకు ఎందుకు అనుమతి ఇవ్వవని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి తొత్తుగా వున్నారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన తనకు అనుమతి నిరాకరించడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తున్నావంటూ విమర్శించారు.జైలు సూపరింటెండెంట్ మల్ రెడ్డి మాట్లాడుతూ జైలులో వున్న ఖైదీలను చూసేందుకు వారానికి రెండు ములాఖత్ లు మాత్రమే వుంటాయన్నారు. నిన్న పోసాని ఫ్రెండ్, నేడు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పరామర్శించారన్నారు. రెండు ములాఖత్ లు అయిపోయాయని ఎమ్మెల్యేతో కలసి రావాలని మాజీ ఎమ్మెల్యేను కోరడం జరిగిందన్నారు. అయితే ఇరువురు కలిసి రాలేదన్నారు. ఇరువురు కలిసి వచ్చి వుంటే సమస్య లేకుండా వుండేదన్నారు. వారి మధ్య అవగాహన లేక తమను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.

జాతారో జాతర ...గంగమ్మ తల్లి జాతర..

- దారులన్నీ గంగజాతర వైపే..
- గంగమ్మ తల్లి కరుణించి కాపాడవమ్మ అంటూ అమ్మవారిని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు..
- భక్తుల దాహార్తిని తీర్చిన జర్నలిస్టులు, మానవతా
- భక్తుల కోలాహలం నడుమున ఊరేగింపుగా జాతరకు చేరిన చాగలగుట్టపల్లె గంగమ్మ దేవత





విశాలాంధ్ర- లక్కిరెడ్డివేల్లి : ఏడాదికి ఒకసారి జరిగే గంగమ్మ తల్లి జాతరకు, లక్షలాదిమంది భక్తులు తరలి రావడంతో అశేష భక్త జన సందోహంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. శనివారం ప్రారంభమైన జాతరకు దారులన్నీ జాతర వైపే కదిలాయి. దీంతో ఒక్కసారిగా జాతరో .. జాతర అన్నట్టుగానే అనిపించింది. ప్రత్యేక అలంకరణలో శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతూ దర్శనమిచ్చిన అనంతపురం గంగమ్మను భక్తులు కరుణించి కాపాడు అమ్మ అంటూ కదిలారు.

ఊరూరా బోణాలతో మొక్కులు చెల్లింపు: కస్తూరి రాజు గారి పల్లె గ్రామం చాగల గుట్టపల్లె అమ్మవారిని అర్ధరాత్రి సమయంలో ఆరుబయట ఉంచారు. సాంప్రదాయ బద్ధంగా పళ్ళు కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులు మొదటి బోనంగా అమ్మవారికి సమర్పించారు. జాగారంకు తరలిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొడుతూ బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించారు. పళ్ళు రఘునాథరెడ్డి మేనల్లుడు వాసు బోర్వెల్స్ నాని జాగారంలో ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడంతో జాగారంకు వచ్చిన భక్తులు సందడి చేశాలా ఉత్సాహంగా చిందులు వేశారు. భక్తులకు అదే గ్రామానికి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు బయలుదేరిన అమ్మవారు అప్పలరాజు గారి పల్లె,మర్లవాండ్ల పల్లె, మర్రిచెట్టు, చౌటుపల్లె గ్రామాల మీదుగా అత్యంత అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు సాగింది. ఈడిపల్లె గౌడ్లు కళ్ళు సాంగ్యంతో అమ్మవారిని ఆలయంలోకి తీసుకెళ్ళుతూ సంతానం కోసం వరపడిన మహిళలు మీదుగా అమ్మవారిని ఆలయంలోకి చేర్చారు. లక్షలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు క్యూ లైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులతో పాటు మానవతా స్వచ్ఛంద సంస్థ, రాముడు యువసేన ఆధ్వర్యంలోనూ నీళ్ల ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు నీళ్ల బాటలో పంపిణీ చేసి ఒకింత భక్తుల దాహార్తిని తీర్చడంలో ప్రధాన పాత్ర పోషించారు. చాందిని, కుంకుమ బండ్లు భక్తులను ఆకర్షింప చేశాయి. జాతరలో ఏర్పాటుచేసిన చెక్కభజన, కోలాటం, ఆర్కెస్ట్రా, జబర్దస్త్, రేలారే రేలా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు యువతను ఉర్రూతలూగించాయి. ఈ సంవత్సరం రూ.300 దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విఐపి, వీఐపీల వారికి సులభతరంగా అమ్మవారి దర్శనం కలిగినట్లు అయింది. కానాల గంగిరెడ్డి జాతరలో వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పలువురు గంగిరెడ్డిని అభినందించారు. అమ్మవారి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో దాత గంగిరెడ్డి సహకారం మరువలేనిదని ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, టీడీపీ మండల యువ నాయకులు మదన్మోహన్, పూజారి చెల్లు గంగరాజుయాదవ్‌లు అభినందించారు. జాతరలో ఎన్నడు లేనంత విధంగా మిఠాయి అంగల్లు, శీతల పానీయాలు దుకాణాలతో పాటు చెరుకుల బండ్లు ఎక్కువగా కనిపించాయి. తెలంగాణ డప్పు వాయిద్యంతో అమ్మవారి ఊరేగింపులో ఆకర్షణగా నిలిచింది. బాణాసంచా ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో ఎన్నడూ లేని విధంగా సాగింది. డీఎస్పీ కృష్ణమోహన్,లక్కిరెడ్డిపల్లె సిఐ కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎస్సై రవీంద్రబాబులు ముందస్తుగా ఎక్కడికక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇబ్బందులు తలెత్తకుండా చూశారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో పాటు వర్షాభావం ఏర్పడడంతో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు 25 ట్యాంకర్లను ఏర్పాటు చేసి భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. 32 సీసీ కెమెరాలు నిఘాలో జాతరను పోలీసులు పర్యవేక్షణ చేపడుతూ ఎక్కడికక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు.

కల్వర్టులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన

పట్టించుకోని రెవెన్యూ అధికారులు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటశివ

విశాలాంధ్ర - బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలోని బాకరాపేట వద్దనున్న సిపిఐ కాలనీ వాసుల తొమ్మిదవ రిలే నిరాహార దీక్షలకు మద్దతు తెలిపి శనివారం దీక్షలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట శివ ప్రారంభించారు. ఈ సందర్భంగా దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ కడప జిల్లాలో అత్యధికంగా ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనటువంటి ప్రాంతం ఏదైనా ఉందంటే అది బద్వేలు నియోజకవర్గమేన ఆయన అన్నారు బద్వేల్ పట్టణంలో గత ప్రభుత్వంలో రెవిన్యూ కార్యాలయాలకు కూతవేటు దూరంలో కల్వర్టుల సైతం పగలగొట్టి ఆక్రమించి ఇల్లు కట్టుకున్న ఇప్పటి ప్రభుత్వంలో చెక్ డాములు సైతం ఆక్రమించి పొలాలుగా తయారు చేసుకున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు నిలువ నీడలేని నిరుపేదలు గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు రాక ఎర్రజెండా నీడలో రెండు సెంట్లు ఆక్రమించి ఇల్లు కట్టుకుని కాపురం చేస్తుంటే పేదవాడు వేసుకున్న గుడిసెలకు చట్టబద్రత కల్పించాల్సింది పోయి కూల్చాలనుకోవడం దుర్మార్గమైన చర్యాన్ని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు పల్లెలో మూడు సెంట్లు ఇస్తామని చెబుతుంటే అధికారులు పేదలు నివసిస్తున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వకుండా వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని రెవెన్యూ అధికారులకు ఆయన హితువు పలికారు. అక్కం గుండ్ల నుంచి అట్లూరు వరకు వేల ఎకరాలు కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోకుండా బద్వేలు పట్టణం నడిబొడ్డులో ఎన్జీవో ప్లాట్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించకుండా భాకరాపేట వద్దనున్న సిపిఐ కాలనీ చుట్టూ జరిగిన ఆక్రమణలు ప్రభుత్వ భూములను స్వాధీన పరచుకోకుండా కేవలం పేదల ఉండకూడదు అనేటువంటి దురుద్దేశంతో భూ కబ్జారాయులకు వత్తాసు పలుకుతూ పేదలను భయభ్రాంతులకు గురి చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ కడప జిల్లా సమితి చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు బద్వేల్ పట్టణంలో ఎక్కడైతే ఇల్లులు వేసుకొని ఉన్నారో అక్కడే వాళ్లకు పట్టాలు మంజూరు చేసి పక్కా గృహాలు మంజూరు చేసి పేద ప్రజల మన్ననలు పొందాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ బద్వేలు రూరల్ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు నాయకులు వెంకటేష్ బ్రహ్మయ్య సుధాకర్ ప్రసాద్ గుడిస వాసులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను వంచించడంలో చంద్రబాబు రికార్డు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులను నిట్టనిలువునా ముంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రికార్డు సృష్టించాడని అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వై శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ లో అరకొర నిధుల ప్రతిపాదనలతో ఉద్యోగుల, నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగులకు 29 శాతం ఐఆర్ ప్రకటించారన్నారు. 23 శాతం పిఆర్ సి ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతికి పైసా కూడా కేటాయించక పోవడం దారుణం అని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రస్తావన లేదన్నారు. తొమ్మిది నెలల్లో ఒక్క నోటిఫికేషన్ లేదన్నారు. డిఎస్సీ నోటిఫికేషన్ కు దిక్కులేదన్నారు. గత విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ఎడాది జూన్ తర్వాత చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్, హస్టల్ మెయింటైనెన్స్ ఛార్జీలను ప్రభుత్వం నిలివేయడం దారుణం అని విమర్శించారు. ఉద్యోగులను, నిరుద్యోగులను మోసం చేయడం కూటమి ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వైఎస్ నాయుడు,రెడ్డెయ్య, సుబ్రమణ్యంరెడ్డి, దామర్ల గణేష్, తుమ్మల మత్తయ్య, ప్రశాంత్ కుమార్, గౌసియా, కోటేశ్వర రెడ్డి, నాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

విలేఖరిపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని టిటిడి ఈవోకు వినతి

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న జీర్ణోద్ధరణ పనుల పై ఫోటోలు తీస్తున్న సాక్షి విలేఖరి వెంకటకృష్ణ పై దాడి చేసిన కాంట్రాక్టర్పై చెడు తీసుకోవాలని టి టి డి ఈవో శ్యామల రావుకు విలేకరులు శనివారం అందించారు. చర్యతీసుకుంటామని ఈవో హామీ ఇచ్చారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి

విశాలాంధ్ర-సుండుపల్లె: విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి పేర్కొన్నారు, మాధురి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 11వ వార్షికోత్సవం సందర్భంగా హాజరై విద్యార్థులు బాగా కష్టపడి చదివి అత్యున్నత స్థానానికి వెళ్తే ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకువస్తారని అప్పుడే సమాజంలో గౌరవం విలువ పెరుగుతాయని కుటుంబంలో ఒక విద్యార్థి ఉన్నతమైన స్థానానికి వెళితే ఆ కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో ముందుంటుందని గుర్తు చేశారు ఆ పాఠశాల సిబ్బంది అడిషనల్ ఎస్పీ వెంకటాద్రిని ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రేపన సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించడమే లక్ష్యమని శనివారం మండల కేంద్రంలోని గాజులపల్లి మాధురి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 11వ వార్షికోత్సవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, అలాగే మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ హాజరై వారు మాట్లాడుతూ మాధురి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కరస్పాండెంట్ డాక్టర్ రేపన సుధాకర్ 2014 120 మంది తో ప్రారంభించి అంచలంచాలుగా ఎదిగి ఈరోజు 700 మంది విద్యార్థులుతో వున్నారంటే పాఠశాల క్రమశిక్షణ, పద్ధతులు,సంస్కృతిక కార్యక్రమాలు, ఖరారి,తో పాటు నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత విద్యను అందిస్తూ తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచిత విద్య అందించడం హర్షనీయమన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల సిబ్బంది కరస్పాండెంట్ డాక్టర్ రేపన సుధాకర్ దంపతులను ఘనంగా సన్మానించారు, అలాగే మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్ లను ఘనంగా సన్మానించారు.

తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన

విశాలాంధ్ర - ముద్దనూరు : మండల కేంద్రం అయినా ముద్దనూరులో తడి చెత్త పొడి చెత్త వేరు చేయు విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శనివారం రాజ్యలక్ష్మి తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఇంటి పన్నులు, పన్నేతరలు ఈనెల 31 లోపు వంద శాతం వసూళ్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి వర్మీకం తొట్లలో వానపాములను వదిలారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి వీర భద్రుడు, రిసోర్స్ పర్సన్ పుల్లారెడ్డి,కార్యదర్శి లక్ష్మీ నరసింహులు,సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఖాదర్‌ఖాన్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ పార్టీలో మొదటగా కార్యకర్తగా చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ గత ఐదేళ్లుగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడుగా ఉంటూ పార్టీకి ఎనలేని కృషి చేసిన పటాన్ ఖాదర్‌ఖాన్‌కు రాష్ట్ర మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శనివారం రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు దాదాగాంధీ, డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ తను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కేడర్‌లోకి తనను తీసుకోవడం సంతోషాన్నిచ్చిందన్నారు. నా కృషికి ప్రతిఫలంగా నియమించిన రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డికి, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దాదాగాంధీకి తనకు సహకరించిన జిల్లా నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

హామీలను నెరవేర్చడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

విశాలాంధ్ర-వేంపల్లి: ఇచ్చిన హామీలను నెరవేర్చడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎండి షబ్బీర్ అన్నారు. నెలక్రితం పుల్లయ్యతోటలో అక్బర్ అను వ్యక్తి అనారోగ్యంతో చనిపోయారు. అయితే నెలరోజులకే తిరిగి ఆ పింఛన్ అక్బర్ భార్య బీబీకి ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ మొత్తాన్ని శనివారం ఆయన చేతులమీదుగా అందజేశారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

ఏవిఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఏవిఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఫేర్వెల్ ఫంక్షన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. మీరు ఏ స్థాయిలో ఉన్నప్పటికీ మీ క్రమశిక్షణ మిగతా విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మీరు మంచి ప్రవర్తనతో మెలిగినట్లయితే. మీకే కాకుండా మిమ్మలను కన్న తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, మీరు చదివిన విద్యాసంస్థలకు, మీ నడవడిక వల్ల మంచి పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ వీర కమారి, సీఈవో ఏఎల్ వివేకానంద, పల్లవి, ప్రిన్సిపల్ ముని చంద్ర, వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, క్యాంపస్ ఇంచార్జి బాబా ఫక్రుద్దీన్, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు 'ఓపెన్ హౌస్' కార్యక్రమం

విశాలాంధ్ర-కడప క్రైం : మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలను చిన్నచౌకు సి.ఐ ఓబులేసు వివరించారు. మార్చి నెల 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు చిన్నచౌకు సి.ఐ ఓబులేసు ఆధ్వర్యంలో 'ఓపెన్ హౌస్' కార్యక్రమం నిర్వహించారు. ఎన్జీఓ కాలనీలోని జెడ్పి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులకు పోలీస్ స్టేషన్ లో పోలీసుల యొక్క విధులు, ఉపయోగించే రికార్డులు వారు వినియోగించే వస్తువుల గురించి ఓపెన్ హౌస్ ద్వారా వివరించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్‌లైన్ నంబర్లు వారికి తెలియజేసి, అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.

ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేసిన చైర్మెన్లు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు శనివారం ఉదయం ఫించన్ దారుల నివాసాల వద్దకు వెళ్ళి ఫించన్ లు పంపిణీ చేశారు.కె బుడుగుంటపల్లి

హరిజనవాడలో కడప కుడ దెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి ముక్కా రూపానందరెడ్డి, ఆయన అనుచరులు తిరుపతి శేఖర్,కొలవల సుబ్బరామిరెడ్డి, రంగనాయకులపేటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ చైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి (కెకె), కూటమి నాయకులు పోతురాజు నవీన్ కుమార్, నార్జాల హేమరాజ్, సయ్యద్ మెహతాజ్ బేగం, తిమ్మన మంజుల, చప్పిడి రమేష్ బాబు, మల్లెం హెమంత్ రాయల్, ముత్యాల కిశోర్‌కుమార్, బుంగటావుల రాజశేఖర్, కటారు సూర్యనారాయణ, అమర్ నాథ్, న్యూ క్రిష్ణానగర్‌లో బత్తిన ఆనంద్ యాదవ్, జి మణిదీప్తికుమార్ సచివాలయ సిబ్బంది తదితరులు ఫించన్‌లు పంపిణీ చేశారు.

వక్ఫ్ బోర్డ్ సవరణలకు నిరసనగా 36 గంటల నిరాహార దీక్ష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును పార్లమెంట్లో ఆమోదించకూడదని అన్ని పార్టీల మద్దతు కోరుతూ ఆ బిల్లుకు నిరసనగా 36 గంటల నిరాహార దీక్షను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పీస్ సయ్యద్ గౌస్ పీర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణితో నేడు వక్ఫ్ భూములు, రేపు క్రైస్తవ భూములు, ఎల్లుండి హిందూ మాన్యాలపై ఇలాంటి చర్యలు తీసుకుంటుంది, మనం కలిసికట్టుగా జాగ్రత్తగా ఉండాలని, పిలుపునిచ్చారు. ఈ సవరణలు ప్రజాహితం కాదని, సవరణకు వ్యతిరేకంగా అందరు మద్దతు కోరుతూ మార్చి 2వ తేదీన పాత రిమ్స్ దగ్గర 36 గంటల పాటు నిరాహార దీక్షకు ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా మద్దతు తెలపాలని గౌస్ పీర్ కోరారు.

రాజగోపాల్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర- రామాపురం : మండలం నల్లగుట్ట పల్లి పంచాయతీ కర్ణపు వానపల్లి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు రాజగోపాల్ రెడ్డి మృతి చెందడం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు.శనివారం రాజగోపాల్ రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని భౌతికాయానికి సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీటితోపాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి ,చంద్రమౌళి, భవన వెంకటరామిరెడ్డి, వెంకటరామిరెడ్డిలు, చెన్నకేశవరెడ్డిలు సంతాపం తెలిపారు.

ఉచిత వాటర్ ప్లాంట్ ను ప్రారంభోత్సవం చేసిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బద్వేలు : శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రామన బోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ కుమారుడు మురళి యాదవ్ వారి సునీత సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో నూతన చలివేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి మిత్తికాల రమణ, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, మున్సిపల్ చైర్మన్ వాకుమల్ల నర్సింహారెడ్డి తోపాటు పలువురు నాయకుల ప్రారంభోత్సవం చేశారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాయ కులు భక్తులు పాల్గొన్నారు, చలివేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు నాయకులకు ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ వేద మంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి చలివేంద్రం ప్రారంభోత్సవం చేశారు, అనంతరం మురళి యాదవ్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో పాటు పలువురు నాయకులను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మోద్దు పెంచలయ్య ఆకస్మిక మృతి

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద శనివారం గోపవరం మండలం బెడుసుపల్లి గ్రామానికి చెందిన మోద్దు పెంచలయ్య 50 కడపలో ఉన్న కుమార్తెను చూడ టానికి వెళ్లి తిరిగి వస్తూ బస్టాండ్ సమీపంలో నడిచి వెళ్తూ గుండెపోటుతో కుప్పకూలి అంగడి ముందు మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న మృతుని బంధువులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అనంతరం తన గ్రామానికి తీసుకువెళ్లారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అర్హులైన ప్రతి ఒక్క పెన్షన్ దారులకు పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కడపను పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ విభాగం కృషి ఎంతో అభినందనీయమని కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్‌లో భాగంగా రాజారెడ్డి వీధి, శంకరాపురం, అల్మాస్పేట ప్రాంతాలను పరిశీలించారు. శంకరాపురం ప్రాంతంలో క్లాప్ వాహనాలు తమకు కేటాయించిన సమయానికి రావాల్సిందిగా శానిటేషన్ అధికారులకు ఆదేశాలు అందించారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించి, లబ్ధిదారులతో మాట్లాడారు. పించన్లు పంపిణీ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలను మెరుగుపరిచేలా సూచనలు ఇచ్చారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పరిషత్ పరిసరాల్లో ఉన్న అన్న క్యాంటీన్‌ను సందర్శించి, శుభ్రతపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సాయిపేటలోని స్మశాన వాటికను సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన ఇంజనీరింగ్ అధికారులతో మరియు శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో రోడ్డు ఏర్పాటు కోసం తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. నగరంలో జరుగుతున్న పి-4 సర్వేను సందర్శించారు. ఆయన నాగరాజు పేట ప్రాంతంలో స్వయంగా వెళ్లి, పి-4 సర్వే, వర్క్ ఫ్రం హోం సర్వే, ఎమ్మెస్ సెమీ సర్వే ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్శనలో కమిషనర్ సర్వే ప్రక్రియల సమర్థవంతమైన నిర్వహణకు సంబంధించిన ఆవశ్యక సూచనలు అందించారు మరియు సర్వే పూర్తిగా నిర్వహించబడే విధానం గురించి గమనించారు.

చౌకదుకాణం డీలర్ షిప్ రద్దు చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : మండలం రెడ్డివారిపల్లి హరిజన వాడ చెందిన దళితులకు నాసిరకం బియ్యం ఇస్తున్న చౌకదుకాణం డీలర్ షిప్ ను రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి డి రాజశేఖర్ డిమాండ్ చేశారు.శనివారం రాజశేఖర్ నాసిరకం బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గిపోయిన బియ్యంలో మట్టి,రాళ్లు ,పురుగులు కలసి ఉన్నాయన్నారు.ఈ బియ్యం అన్నం వండి తింటే ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతాయన్నారు. అధికారులు కూడ ఇలాంటి నాసిరకం బియ్యం తింటారా అని ప్రశ్నించారు. అధికారులు ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసిరకం బియ్యం సరఫరా చేసిన అధికారులపైన అన్నమయ్య జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని రాజశేఖర్ అధికారులను కోరారు.

ఇలా మురికి నీరు వదిలితే రోగాలు రావా?

దుర్వాసన వెదజల్లుతున్న మురికి నీరు

విశాలాంధ్ర-సిద్ధవటం : ఇంటి నుంచి మురికి నీరు బయటికి వదిలితే రోగాలు రావా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మండలకేంద్రమైన సిద్దవటం బెల్దారి వీధిలోని షేక్ మహబూబ్ బాషా ఇంటి నుంచి బయటికి వదిలే మురికి నీరు దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇంటి నుంచి వదిలే మురికి నీటి వల్ల దోమలు ప్రబలి మలేరియా, డెంగీ వంటి జ్వరాలు సోకే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంటి నుంచి మురికి నీరు బయటికి వదలకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి రాజేష్ ను వివరణ కోరగా మురికి నీటి కోసం ఇంకుడు గుంత కొట్టించుకోవాలని సంబంధిత ఇంటి యజమానికి చెప్పడం జరిగిందని తెలిపారు.

భవన నిర్మాణ కార్మికులను నిరాశ పరిచిన బడ్జెట్ -ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ 2026-26 సంవత్సరం ఆర్థిక బడ్జెట్ భవన నిర్మాణ కార్మికుల ఆశలపై కూటమి ప్రభుత్వం, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నీళ్లు చల్లారని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం భవన నిర్మాణ కార్మిక నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు మల్లికార్జున, కార్యదర్శి పాండురంగయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల గురించి పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ప్రస్తావన లేదన్నారు.కార్మికుల భద్రత కోసం నిధులేవి అని నిలదీశారు.బడ్జెట్ లో ఇతర అనేక రంగాలకు నిధులు కేటాయించారు, కార్మిక రంగానికి ఏ విధమైన కేటాయింపులు చేపట్టకుండా తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఈ బడ్జెట్ ను ఏఐటియుసి పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు,భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ కలిగి ఉండాలి

. విశాలాంధ్ర - కలికిరి:-స్థానిక మండల కేంద్రంలో శనివారం కలకడ రోడ్డు పక్కన ఉన్న ఇండియన్ పబ్లిక్ స్కూల్ నందు పాఠశాల కరస్పాండెంట్ సుజాత ,వై ఆదినారాయణ రెడ్డి లా ఆధ్వర్యంలో పేరెంట్స్ తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యులుగా సాయిరాం పాఠశాల కరస్పాండెంట్ వై జనార్దన్ రెడ్డి హాజరయ్యారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలలలో చదువుకోవడమే కాకుండా పెద్దలపట్ల గౌరవం ఉపాధ్యాయ పట్ల వినయ విధేయతలు కలిగి ఉండాలని అన్నారు, అదేవిధంగా ఆ పాఠశాల కరస్పాండెంట్స్ వై ఆదినారాయణ, రెడ్డి సుజాతాలు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి సంవత్సరం తమ క్లాసులలో నూటికి నూరు శాతం మంచి మార్పులను తేవడానికి మా వంతు కృషి సహాయ సహకారాన్ని అందిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

34వ వార్డు కౌన్సిలర్ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 34వ వార్డు కౌన్సిలర్ పోసా వరలక్ష్మి, ఆమె భర్త పోపా భాస్కర్‌లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద వారికి తెలుగుదేశం పార్టీ కండువా వేసి సాదారంగా టీడీపీలోకి ఆహ్వానించారు. మున్సిపాలిటీ 41మంది సభ్యుల్లో 19కు చేరుకున్న టీడీపీ బలం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

మాట్లాడుతూ కౌన్సిలర్ పోసా వరలక్ష్మి వైసీపీలో నుండి టీడీపీలో చేరడం ఆనందదాయకం అని, వారి వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని తెలిపారు. వైకాపా ప్రభుత్వం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, సంక్షేమ పథకాలు అమలు చేయలేదనే ఆలోచనతో వారు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు.

పేదల కళ్లల్లో ఆనందం:ఎమ్మెల్యే పుత్తా చైతన్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్ మొత్తాన్ని రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచడం ద్వారా పేదల కళ్లలో ఆనందాన్ని చూస్తున్నామని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన కమలాపురం నగర పంచాయతీ 3వ కౌన్సిల్ వార్డు పరిధిలోని జెండా చెట్టు వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధులను ఆప్యాయంగా పలుకరించి సమస్యలపై ఆరా తీశారు. ప్రతినెల 1వ తేదీనే ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని గుర్తుచేశారు. కాగా ఈ నెల పింఛన్ల పంపిణీ ఉదయం 10గంటలలోపే పూర్తి కావడం విశేషం. ఈ

కార్యక్రమంలో కమీషన్ పగడాల జగన్నాథ్‌తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర-నందలూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ పరీక్షలకు 284 మంది హాజరు అవ్వాల్సి ఉండగా 276 మంది విద్యార్థులు హాజరయ్యారు.8 మంది గైరాజరయ్యారు. ఈ పరీక్షలకు డిపార్ట్మెంటల్ ఆఫీసర్గా రవి, చీఫ్ సూపరిండెంట్‌గా వి.కేశవరావు వ్యవహరించారు.

టిడిపి ఇన్‌చార్జి బ్రహ్మయ్యకు తులసిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లి: అనారోగ్యంతో బాధపడుతున్న వేముల మండల టిడిపి ఇన్‌చార్జి చిట్టిబోయిన బ్రహ్మయ్యను శనివారం మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పరామర్శించారు. వారం రోజుల క్రితం బ్రహ్మయ్య కిందపడటంతో కాలుకు గాయమైంది. వైద్యచికిత్స అనంతరం ఆరోగ్యం కుదుటపడటంతో బ్రహ్మయ్య ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి శనివారం చాగలేరుకు వెళ్లి ఆరోగ్య క్షేమ సమాచారాన్ని బ్రహ్మయ్యను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. తులసిరెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సుండుపల్లెలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రంకే ఏం వీధిలో ప్రముఖ సంఘ సేవకుడు డా.సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త కొరత చాలా అధికంగా ఉందని, రక్తదానం ఏర్పాటు చేశామన్నారు,30 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. ముఖ్యఅతిథిగా మండల ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం చేయడం మంచిది అని అభినందించారు. ఈ కార్యక్రమంలో దీపా బ్లడ్ బ్యాంక్ చైర్మన్ శివ శంకర్ రెడ్డి, సిబ్బంది నాయక్, వెంకట్, నరేష్, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

15 లక్షలతో సీసీ రోడ్లకు భూమి పూజ

తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర-సుండుపల్లె: సంపూర్ణ గ్రామీణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యంగా తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం మండలం లోని ఆరెమ్మ గుడి వీధి, జనార్దన్ రెడ్డి నగర్ వీధిలకు 15 లక్షలతో ప్రభుత్వం నూతన సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప,నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.అదేవిధంగా రోడ్డు నాణ్యత విషయంలో రాజీ ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు శివరాం నాయుడు,వేములయ్య,రాయవరం సర్పంచ్ షరీఫ్, గ్రామ అధ్యక్షులు సుబ్బరామ, పార్లమెంట్ అధికార ప్రతినిధి కిరణ్, తెలుగు యువత మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, మస్తాన్ బాబు,గౌస్,మంగిరి సురేష్, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి,జనసేన అధ్యక్షులు రాజా, జంగిలి ఓబులేష్,మహిళా నాయకురాలు కల్పన,సంతోష్, సుండుపల్లె బిజెపి నాయకులు వెంకటరామరాజు,బిజెపి అధ్యక్షుడు రమణ గౌడ్, పెదినేని కాలువ సర్పంచ్ నాగేంద్ర,ఎల్విస్ రమణ,ఏజెంట్ రమణ బీసీ నాయకులు రమణ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరుచేయాలి :డీపీఓ రాజ్యలక్ష్మీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామాల్లోని ఇళ్ల నుండి తడి, పొడి చెత్తను వేరుచేసి సేకరించాలని డీపీఓ రాజ్యలక్ష్మీ సూచించారు. మండల పరిధిలోని తిప్పలూరు గ్రామాన్ని శనివారం సందర్శించిన రాజ్యలక్ష్మీ స్వమిత్వ సర్వే సిబ్బందికి (ఇళ్లకు సంబంధించిన సమగ్ర భూ సర్వే) సలహాలు,సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓపీ ఆర్‌డీ రంతుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు విధులపై విద్యార్థులకు అవగాహన

మహిళా చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశానుసారం స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీలకు పోలీసు విధులపై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌బాబు అవగాహన కల్పించారు. పోలీసు స్టేషన్ పనిచేయు విధానం, ఇక్కడ రికార్డుల నిర్వహణ, ఉమెన్ హెల్ప్ డెస్క్ ప్రాముఖ్యత, ఎమర్జెన్సీ మొబైల్ నెంబర్స్, పోలీసు ఆయుధాలు, మహిళా చట్టాలు వంటి అంశాలపై సీఐ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఏదేని ప్రమాద సమయాల్లో అనుసరించాల్సిన విధానాలపై ఆయన క్షుణ్ణంగా విశదీకరించారు.

పాంచాహ్నికము పూర్ణాహుతి వసంతోత్సవం ముగింపు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు ఆలయంలో మహా శివరాత్రి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఆలయ ప్రాంగణంలో వైభవంగా నిర్వహించారు. వీరబ్రహ్మేంద్ర, ప్రతిరోజు సుప్రభాత సేవలు అభిషేకాలు నామ సంకీర్తనం ఉపనిషత్ పారాయణం బలిహరణం అందులో భాగంగానే శనివారం ఉదయం తెల్లజాము నుండి వీరబ్రహ్మేంద్ర సుప్రభాత సేవలు, నామ సంకీర్తనం ఉపనిషత్ పారాయణం బలిహరణం ఎనిమిది గంటలకు అభిషేకం సహస్ర నామార్చన బలి హరణం 10 గంటలకు కోట్నొత్సవము వసంతోత్సవము పూర్ణ హుతి అవబృధ స్నానము శాశ్విత వసంతోత్సవం ముగింపు కార్యక్రమాలను ప్రత్యేకంగా ఏర్పాట్లను ఆలయ ఫిట్ పర్సన్, శంకర్ బాలాజీ పర్యవేక్షణలో ప్రత్యేకంగా భక్తులకు వసతులను ఏర్పాట్లు ఆలయ మేనేజర్, ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలోని భక్తులకు వసతులు ఏర్పాట్లుతో పాటు ప్రత్యేకంగా చలువ పందిళ్లు విద్యుత్ అలంకరణ దీపావళితో దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాట్లతోపాటు మజ్జిగ మంచినీళ్లు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని వెంకటాపురంలో శనివారం నిర్వహించిన బండలాగుడు పోటీలు రసవత్తరాన్ని తలపించాయి. దిన్నెపాటి గంగమ్మ తిరుణాల సందర్భంగా గ్రామ పెద్ద ఆధ్వర్యంలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజేతకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రథమ బహుమతి లక్ష రూపాయలు ప్రకటించగా అలాగే వెలమవారిపల్లెకు చెందిన రమేష్‌నాయుడు ద్వితీయ రూ.70వేలు, అలమూరు విజయ్‌కుమార్ నాయుడు తృతీయ రూ.50వేలు చొప్పున నగదు బహుమతులను ప్రకటించారు. ఆ మేరకు నగదు మొత్తాన్ని సదరు విజేతలకు శనివారం అందజేశారు.

అండం నుండి బ్రహ్మాండం వరకు

సైన్స్‌తో ముడిపడి ఉంది: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: సృష్టిలో అండం నుండి బ్రహ్మాండం వరకు ప్రతిదీ సైన్స్ తో ముడిపడి ఉందని రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్ తులసిరెడ్డి అన్నారు.శనివారం వేంపల్లి లో సంస్పూతీ ఒలింపియాడ్ క్యాంపస్ లో విద్యా,వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన తిలకించారు. ప్రతి టేబుల్ వద్దకు పోయి బాల బాలికలు ఆవిష్కరించిన వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకించి వారిని అడిగి తెలుసు కుని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిమ మానవుని నుండి ఆధునిక మానవుడి వరకు జరిగిన పరిణామ క్రమాన్ని వివరించి,దీనిక్ కారణం సైన్స్ అన్నారు. దేశ ప్రగతికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని భావించి భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ విద్యాభివృద్ధికి అనేక సంస్థలను స్థాపించారన్నారు. ఇంత మంచి విద్యా ,వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యాన్ని తులసి రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల కరస్పాండెంట్ నవనీశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ రమేష్,మండల విద్యా శాఖాధికారి జాఫర్, విశ్రాంత ఎంఈవో వీరా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ,అమర్ నాథ్ రెడ్డి,రామాంజనేయ రెడ్డి,ఉత్తన్న,వేమయ్య, అయిచర్ రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీలను పూర్తిచేయండి

విశాలాంధ్ర-పులివెందుల: సమ్మర్ స్టోరేజి పైపులైన్ లీకేజీలను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగభద్ర హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. నక్కలపల్లె వద్ద సమ్మర్‌స్టోరేజి వద్ద పైపులైన్ లీకేజీలను మున్సిపల్ కమిషనరు రాముడుతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం పులివెందుల తాగునీరందించే విషయమై ఆయన కమిషనరుతో చర్చించారు. వేసవి ముగిసే వరకు ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే నీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి అక్కడ నీటి సమస్యను తీర్చేందుకు యుద్ధప్రాతిప్రదికన చర్యలు చేపట్టాలని వెల్లడించారు. పైప్‌లైన్ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని కమిషనర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్‌బాషా, టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

బాలికల అభ్యున్నతే లక్ష్యం

విశాలాంధ్ర-గాలివీడు: బాలికా విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగ వివక్షను రూపు మాపి బాలికల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సోనీ,అరుణకుమారి పిలుపునిచ్చారు.శనివారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం,లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతను నిర్ధారించడం,బాలికా విద్య మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని సైకిల్ ర్యాలీ ద్వారా నినదించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

అదిత్యలో సాంకేతిక ప్రసంగం

విశాలాంధ్ర–మదనపల్లె: ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లోని బి టెక్ మరియు ఈఈఈ విద్యార్థుల కోసం ఒక సాంకేతిక ప్రసంగాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సతీష్ బాబు, హెచ్ఓడి డాక్టర్ కె.వి. వర ప్రసాద్, మరియు అతిథి వక్తలుగా బెంగళూరులోని మెకోర్ట్రా ఎం. పార్థసారథి , అసోసియేట్ డైరెక్టర్ మరియు దినేష్ రెడ్డి హార్డ్‌వేర్ ఇంజనీర్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ స్పీకర్లను పరిచయం చేసి ఆటోమేషన్‌లో ఎలక్ట్రానిక్స్ పాత్రను హైలైట్ చేశారు. ఆటోమేషన్‌ను వాస్తవంగా మార్చడంలో ఎంబెడెడ్ పరికరాలు, ఎలక్ట్రికల్ పరికరాలు మరియు ప్రాథమిక ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం ఎలా కీలక పాత్ర పోషిస్తాయో వివరిస్తూ, పారిశ్రామిక ఆటోమేషన్ యొక్క ప్రాముఖ్యతను వక్తలు నొక్కి చెప్పారు. కోర్ ఇంజనీరింగ్ శాఖలకు ఉద్యోగ అవకాశాలు గురించి చెప్పారు. ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు, చివరన డాక్టర్ కె.వి. వర ప్రసాద్, యాజమాన్యంకు మరియు డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పాలీసెట్‌కు ఉచిత కోచింగ్

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ కోచింగ్ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జింక అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు సంబంధించి ప్రవేశ పరీక్ష రాయాలి అనుకునే విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందంచే ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు ఎటువంటి చార్జీలు వసూలు చేయకుండా కేవలం అప్లికేషన్ ఫీజు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.100, బిసి, ఓసి విద్యార్థులకు రూ.400తో పాలిసెట్‌కు అప్లై చేయించబడుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి శనివారం కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారాజు, ప్రసాద్, చల్లా రవి, రిటైర్డ్ ఏఈ రామసుబ్బయ్య, సీతంపల్లె రమణ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వ బడ్జెట్

మండల టిడిపి సీనియర్ నేత నందగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర– అట్లూరు: పేద ప్రజల ఆకాంక్ష మేరకు కూటమి ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిందని అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథ్ రెడ్డి లు అన్నారు. శనివారం ఓ ప్రకటన ద్వారా నందగోపాల్ రెడ్డి ,అమర్నాథ్ రెడ్డిలువిలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విడుదల చేసిన బడ్జెట్ పేద ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేదిగా ఉందని వారన్నారు. పేదల ను అభివృద్ధి వైపు మలిచే విధంగా ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ఉందన్నారు. ముఖ్యంగా జల వనరులు, రోడ్ల భవనాలు, పంచాయతీల విద్యుత్, ఆరోగ్యం ఒంటివాటికి తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చాక పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టిందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు దిశగా కేటాయింపు చేయడం వలన ఇది అన్ని రకాలుగా మంచి బడ్జెట్ అని అభివర్ణించారు.

బాలికల అభ్యున్నతే లక్ష్యం

విశాలాంధ్ర–గాలివీడు: బాలికా విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగ వివక్షను రూపు మాపి బాలికల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్లు సోనీ,అరుణకుమారి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం,లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతను నిర్ధారించడం,బాలికా విద్య మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని సైకిల్ ర్యాలీ ద్వారా నినదించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.ఆంజనేయులు

విశాలాంధ్ర–రాయచోటి: వ్యవసాయం, గ్రామీణ శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి ఆంజనేయులు తెలిపారు. శనివారం రాయచోటి పట్టణంలోని ఎన్జీవో హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పోస్ట్ బడ్జెట్ వెబినార్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలైన కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా వ్యవసాయ రుణ సదుపాయ కల్పన, నాలుగు శాతం సవరించిన వడ్డీ రాయితీ పథకం ద్వారా వ్యవసాయ రుణాలను రైతులకు అందుబాటులోకి తేవడం, రూ. రెండు లక్షల బంధన్ రహిత రుణం, వ్యవసాయం ఉద్యానవనం పశుసంవర్ధకం మత్స్య పరిశ్రమల కోసం రుణ పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంపు, వ్యవసాయ స్వల్పకాలిక రుణం 2029-30 నాటికి రూ.20 లక్షల కోట్లకు చేరుకోవాలని లక్ష్యం తదితరాలపై గౌరవ ప్రధానమంత్రి వర్చువల్ గా కార్యక్రమంలో వివరించడం జరిగింది. అలాగే నాబార్డ్, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సందేశాలను రైతులకు వివరించారు. అంతేకాక ఎటువంటి హామీ లేకుండా రూ రెండు లక్షల వరకు పంట రుణాలు పొందడం, రాయితీ కలిగిన పంట రుణాల పరిమితిని మూడు లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ కే సతీష్ బాబు అసిస్టెంట్ ఎల్డిఎం వన్నూరు భాష, నాబార్డు, ఆర్బిఐ ప్రతినిధులు, రైతులు,ఎన్జీవో సంఘాలు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అరెస్టు

విశాలాంధ్ర – జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణ పరిధిలోని రావులకొల్ల నాగేంద్ర (41), సకిలగిరి మాలిక్ భాష (54), దర్వాన్ జమాల్ బాషా (28) మరియు గద్దం మాలిక్ (32) అను వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అరెస్టు చేసినట్లు జమ్మలమడుగు అర్బన్ సీఐ లింగప్ప పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు అర్బన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 7:30 నుండి ఢిల్లీ క్యాపిటల్ వర్సెస్ ముంబై జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ చూస్తూ నలుగురు వ్యక్తులు బెట్టింగ్ కు పాల్పడడం జరిగిందన్నారు. ఈ నలుగురు ముద్దాయిలు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో డబ్బులు పందెం పెట్టి క్రికెట్ బెట్టింగ్ ఆడేవారని తెలిపారు. ఈ నలుగురు ముద్దాయిలను ఫిబ్రవరి 28వ తేదీ రాత్రి 10:30 గంటలకు అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ముద్దాయిలు వద్ద నుండి రూ.5,60,000 నగదు,04 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ లను మరియు ఒక క్రికెట్ బెట్టింగ్ పట్టిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర– సిద్ధవటం : మండలంలోని మూలపల్లె గ్రామపంచాయతీలోని మూల పల్లెలో వేకువ జామునే పింఛన్ ప్రతి ఇంటి తలుపు కొట్టి అధికారులతో మమేకమై తెలుగు తమ్ముళ్లు గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి అవ్వ తాతలకు వికలాంగులకు పింఛన్ మా చేత ఇప్పించడం మా కూటమి పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి నాయకులు మాకు ఇచ్చిన అపూర్వ గౌరవం అని కూటమినేతల పండుగ వాతావరణం అంటూ ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, వీఆర్వో గౌస్, మామిడి వెంకట సుబ్బారెడ్డి, పంచాయతీ సిబ్బంది, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా 14వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర – బద్వేలు : పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ జి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో 14 వ వార్షికోత్సవాన్ని స్కూలు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ఏ జి ఏం నజీర్ అహ్మద్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి బద్వేల్ అర్బన్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ యాదవ్ గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి గర్భం ఎస్ఐ సత్యనారాయణహాజరయ్యారు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించారు ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి వారి అనుభవాలను తెలియజేస్తూ తల్లిదండ్రులతో పంచుకున్నారు

నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాలనుసారం ప్రొద్దుటూరు పట్టణాధ్యక్షుడిగా నియమితులైన గోసంగి సుబ్బారెడ్డి, రాజుపాళెం మండలం అధ్యక్షుడిగా అబ్దుల్ రషీద్‌లను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి డీసీసీ ప్రెసిడెంట్ విజయజ్యోతి, ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషలు నియామక పత్రాన్ని అందించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తాము శాయశక్తులా పనిచేస్తామని, తనపైన నమ్మకం ఉంచి తమకు పదవి కల్పించిన వైఎస్ షర్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : ఉమ్మడి కడప జిల్లా ఏపియన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జియోన్ కాలేజీలో ఈనెల 3, 4 తేదీలల్లో సాయంత్రం 4 గంటలకు మహిళలకు ఆటలు పోటీలు ప్రిన్సిపాల్ రోడ మెర్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కడప జిల్లా యన్జివో అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్,జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, రాష్ట్ర ఉమెన్ వింగ్ ఉపాధ్యక్షురాలు నిర్మల జోతి, జిల్లా ఉమెన్ వింగ్ అధ్యక్షులు శాంతమ్మ, కన్వీనర్ భారతి, సిటీ మహిళ అధ్యక్షులు గౌరీ, జోతి తెలియజేశారు. ఉమ్మడి కడప జిల్లాలోని అన్ని శాఖల్లో పనిచేసే మహిళా ఉద్యోగులు, వార్డు, సచివాలయం పని చేసే మహిళా ఉద్యోగులు, ఆటల పోటీలు విజయవంతం చేయాలని తెలియజేశారు.

జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం ఎంపిక

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : వైయస్సార్ కడప జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం శనివారం స్థానిక కడప వ్యవసాయ అధికారుల సంఘ భవన సమావేశ మందిరంలో సదరు సంఘ కార్యవర్గం ఎంపిక జరిగింది.ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఏ. నాగేశ్వర రావు హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో సంఘ అధ్యక్షులుగా సి. పద్మావతి, ఉపాధ్యక్షులుగా జిపి ఓబులేసు, కార్యదర్శిగా బి.క్రిష్ణ సుమంత్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్యాంబాబు, కోశాధికారిగా పట్నం పద్మజలను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కడప జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులుగా యం. నాగరాజ, సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ వారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలు రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు కె. బాల భాస్కర్, కార్యదర్శి డా. డి.ప్రవీణ్ కుమార్, కోశాధికారి బి.మురళీ కిషోర్ ఆధ్వర్యంలో జరిగాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ అధికారులు, ఉప సంచాలకులు హాజరయ్యారు. ఎన్నికలు ప్రశాంతంగా, సామరస్యంగా, స్నేహ పూరిత వాతావరణంలో జరగడం పట్ల సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల వృద్ధులకు భరోసా

తెదేపా జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ రాజు

విశాలాంధ్ర-సుండుపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పండుగ వాతావరణంలో ప్రతినెలా ఒకటో తారీఖున అందేలాగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేస్తూ వృద్ధులకు పెద్దకొడుకు లాగా ఆదుకుంటున్నాడని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు శనివారం మండలంలో పర్యటిస్తూ ప్రభుత్వ అధికారులు పార్టీ ముఖ్య నేతలతో కలిసి లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీ పండుగ వాతావరణంలో లబ్దిదారుల ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కల్లే రెడ్డప్ప,మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు,మాజీ ఎంపీటీసీ మోహన్ బాబు నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు శివరాం నాయుడు,రాయవరం సర్పంచ్ షరీఫ్, గ్రామ అధ్యక్షులు సుబ్బరాము, పార్లమెంట్ అధికార ప్రతినిధి కిరణ్, తెలుగు యువత మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, మస్తాన్ బాబు,గౌస్,మంగిరి సురేష్, జనసేన మహిళా నాయకురాలు రెడ్డి రాణి,జనసేన నాయకులు రాజా,జంగిలి ఓబులేష్,మహిళా నాయకురాలు కల్పన,సంతోష్, సుండుపల్లె బిజెపి నాయకులు వెంకటరామరాజు,బిజెపి అధ్యక్షుడు రమణ గౌడ్, తెదేపా మండల ఛాంపియన్ ఎల్వి రమణ,నాగేంద్ర, రమణ బీసీ నాయకులు రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మిట్స్‌లో మాస్టరింగ్ క్లౌడ్ అండ్ దేవోప్స్ టూల్స్ అంశంపై వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపములో గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కళాశాల నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగము వారు కళాశాల మిట్స్ ఐ ఎస్ టి ఈ స్టూడెంట్స్ చాప్టర్ వారి సహకారంతో మాస్టరింగ్ క్లౌడ్ అండ్ దేవోప్స్ టూల్స్ అనే అంశం పై రెండు రోజుల హాండ్స్ ఆన్ వర్క్‌షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన ఏ. ప్రకాష్, సీనియర్ దేవోప్స్ ఇంజనీర్, కేవిఎ-టెంకార్ సాఫ్ట్వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొన్నారు. కార్యకమం లో ఏ. ప్రకాష్ మాట్లాడుతూ నేటి వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచంలో, విద్యార్థులు విద్యావేత్తలను దాటి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను అన్వేషించాలి అన్నారు. అనేక కంపెనీలు, టెక్ దిగ్గజాల నుండి చిన్న స్టార్టప్‌ల వరకు, పోటీతత్వాన్ని పొందేందుకు దేవ్ ఆప్స్ డెవోప్స్ ను స్వీకరించాయి అని, అమెజాన్, నెట్ఫ్లిక్ మరియు ఫేస్బుక్ వంటి ప్రముఖ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ డెలివరీ పైప్‌లైన్‌లను డెవోప్స్ ప్రాక్టీస్‌ల చుట్టూ నిర్మించాయి అని, వాటిని రోజుకు అనేక సార్లు అప్‌డేట్‌లను విడుదల చేయడానికి, కస్టమర్ ఫీడ్‌బ్యాక్‌కు అనుగుణంగా మరియు స్కేల్ ఆపరేషన్‌లను త్వరితగతిన చేయడానికి అనుమతిస్తాయి అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథన్, మిట్స్ ఐ.ఎస్.టి.ఈ కోఆర్డినేటర్ కె. మహమ్మద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో శనివారం జాతీయ సైన్సు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండలస్థాయిలో "వికసిత్ భారత్ కోసం, ప్రపంచనాయకత్వంకోసం, భారతీయ యువతకు సాధికారత కల్పించడం" అనే అంశంపై మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.. అనంతరం ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లింగాల జిల్లాపరిషత్ హైస్కూలు 8వ తరగతి విద్యార్థి గౌతమ్, గుణకనపల్లె ప్రాథమిక పాఠశాల 4వ తరగతి విద్యార్థి రెడ్డప్పలను విజేతలు ప్రకటించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేశారు. మండలస్థాయిలో ప్రతిభకనబరచి, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఈ నెల 3వ తేదీ కడప నగరంలోని గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో జరిగే జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొంటారని పరీక్షలనిర్వాహకులు టీచర్ రామిరెడ్డి తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభ కనబరిచి, విజేతలయిన విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారులు శ్రీనివాసులరెడ్డి, రామకృష్ణయ్య లింగాల హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమోహన్, రామిరెడ్డి, రఘునాథరెడ్డి, కృష్ణమూర్తిరెడ్డి, వాసుదేవరెడ్డి, రమణయ్య జగన్మోహన్ రెడ్డి, రాఘవేంద్రమ్మ, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది సిఆర్పి గంగరాజు, అకౌంటెంట్ మల్లికార్జున్ రెడ్డి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ కవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపల్ పరిధిలోని సిద్దమ్మ లేఅవుట్, పి అండ్ టి కాలనీ, సొసైటీ కాలనీ, ప్రశాంత్ నగర్, రెడ్డప్ప నాయుడు కాలనీ లలో ఒక కోటి 66 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం శనివారం ఎమ్మెల్యే షాజహాన్ భాష చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల, చైర్ పర్సన్ మనోజా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధికి నోచుకోని మున్సిపల్ పరిధిలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల వ్యవధిలోనే నాలుగు కోట్ల రూపాయల పైగా నిధులను వెచ్చించి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరుగుతోందని అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేణుక, తెలుగుదేశం నాయకులు నవీన్ చౌదరి, భాస్కర్, నాగయ్య, పద్మమ్మ, జాఫర్ న్సిషా, రామకృష్ణ, రాధా, పులి మహాలక్ష్మి, %ఇంం% రమణ, శశి కుమార్, రంగస్వామి నాయుడు, సహదేవ నాయుడు, మాజీ కౌన్సిలర్ బాబ్జి, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు జాన్ బాబు, జెసిబి ఈశ్వర్ నాయుడు, జీవి నాయుడు, విజయమ్మ, నాగమణి, జనసేన వీర మహిళ దారం అనిత, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బైక్ ర్యాలీ నిర్వహించారు. బేటి బచావో బేటి పడావో అమ్మాయిలను రక్షించండి అమ్మాయిలను చదివించండి అనే నినాదంతో స్థానిక పూల అంగళ్ల సర్కిల్ నుండి పాత బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించడమైనది. భ్రూణ హత్యలు నిర్మూలిస్తూ, అమ్మాయిల జననాన్ని స్వాగతిస్తూ, సమానత్వ లింగ నిష్పత్తి ని పెంచడం, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుందని సీడీపీఓ శ్రీలత పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ రామాంజనేయులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు నాగేశ్వరి, సరిత, మెప్మా ఆర్ పి లు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

పోసాని సమాజం తలదించుకునేలా మాట్లాడారు

జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పోసాని మురళి కృష్ణ సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడటం జరిగిందని జమ్మలమడుగు జనసేన కో ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అంతతో సాటి సహ నటుడు, ఒక పార్టీ అధినేత అని కూడా పవన్ కల్యాణ్ ను చూడకుండా ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు బూతు పురాణం చేసిన పోసానికి సంకెళ్లు వేయడం హర్షించ తగ్గ విషయం అన్నారు. ఏ నాయకుడు చేసిన, ఎవరు ఇలా ఇండ్లల్లో ఉన్న మహిళలను, వారి మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడేవారికి ఇలాంటి అరెస్ట్ ఒక గుణపాఠం కావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, ఆయన కుమారుడు నారా లోకేష్ ని సైతం పోసాని వదలకుండా తిట్టిన విషయం తెల్సిందే అన్నారు. పాపం పండింది జైల్లో వున్నారు అన్నారు. అతిగా మాట్లాడేవారికి పోసాని అరెస్ట్ ఒక ఉదాహరణ అన్నారు. వైసిపి నాయకులు కూడా పోసాని అరెస్టు ను సమర్థించవద్దు అన్నారు. మానవీయ కోణంలో ఆలోచించాలన్నారు. పోసాని విలువలు, నైతిక బాధ్యతను విస్మరించారన్నారు. వైసీపీ నేతలకు అక్క చెల్లెళ్లు, అమ్మ, భార్య వుంటారన్నారు. కావున వారు కూడా ఆయన అరెస్ట్ ను ఖండించవద్దని హితవుపలికారు.

మానవత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం చలివేంద్రం ఏర్పాటు అయింది. పట్టణంలోని శ్రీలక్ష్మి కృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో అంబకపల్లి రోడ్డులో గల ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మానవత సంస్థ చైర్మన్ డివి. కొండారెడ్డి, ఆగ్రో సంస్థ మేనేజర్ సిద్దారెడ్డిలు ఈ కూలింగ్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ముగిసేంతవరకు ఈ చలివేంద్రం ప్రజల దాహార్తిని తీరుస్తుందని నిర్వాహకులు కృష్ణమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా "దీనబంధు" ఆశ్రమానికి కృష్ణమూర్తి ఒక బియ్యం బస్తాను వితరణగా అందించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మానవత అధ్యక్ష, కార్యదర్శులు జయరాజ్, గంగిరెడ్డి లతోపాటు డివి కొండారెడ్డి, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ రామాంజనేయులు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు నాగేశ్వరి, సరిత, మెప్మా ఆర్ పి లు,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండి శ్రీ పోలేరమ్మ తిరుణాల

ఉత్సవమూర్తి,త్రిసూలం బహూకరణ

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని శెట్టివారిపల్లెలో వెలసిన శ్రీ పోలేరమ్మ తిరుణాల ఈనెల 3,4 వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 3 వ తేదీ సోమవారం సద్దలకూడు నైవేద్యంతో అమ్మవారి జాతరకు అంకురార్పణ చేస్తారు.అదే రోజు రాత్రి చక్కభజనలు,విద్యుత్ కాంతులతో అలంకరయించిన చాందినీబండ్లను గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తోంది.4 వ తేదీ మంగళవారం ఉదయం మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పిస్తారు. సాయంకాలం అసాధుని కథతో జాతర ముగుస్తుందన్నారు.

ఉత్సవమూర్తి,త్రిసూలం బహూకరణ

అమ్మవారి జాతర సందర్భంగా గ్రామస్తులు వగ్గం మల్లికార్జున, అంజనమ్మ దంపతులు మకరతోరణంతో కూడిన రెండు అడుగుల అమ్మవారి ఉత్సవమూర్తిని,చెన్నూరు రమణమ్మ కుటుంబ సభ్యులు త్రిసూళాన్ని శనివారం డప్పువాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు

మహిళా దినోత్సవ వారోత్సవాలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా కలెక్టర్ ఆఫీసు ప్రాంగణంలోని డి- బ్లాక్ నుండి "భేటీ బచావో - భేటీ పడావో" అనే నినాదంతో బైక్ ర్యాలీని 10 గంటలకు జాయింట్ కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించడం జరిగినదని ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీ కలెక్టర్ ఆఫీసు మొదలుకొని యెర్రముక్కపల్లి సర్కిల్, కోటి రెడ్డి సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా కలెక్టర్ ఆఫీసు సాగినదన్నారు . ఈ ర్యాలీ నందు ఐసీడీఎస్, మెప్మా, డీఆర్డీఏ, ఆరోగ్య శాఖలలో మహిళా సిబ్బంది పెద్ద ఎత్తున ఈ బైక్ ర్యాలీ లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినదన్నారు.

సూపర్ సిక్స్ హామీలకు చిల్లు

- రాష్ట్ర బడ్జెట్‌పై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అంతా అంకెల గారడి అని రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులపై రమేష్ కుమార్ రెడ్డి శుక్రవారం రాయచోటిలో పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. మరోసారి చంద్రబాబు తన మోసపూరిత నైజాన్ని చాటుకుంటూ సూపర్‌సిక్స్ హామీలకు 'చిల్లు' పెట్టారని తెలిపారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును చూస్తే అంకెల గారడీని తలపిస్తోందని ఎద్దేవ చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామని చెబుతూనే బడ్జెట్‌లో కేటాయింపులు మాత్రం అరకొరగా చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని, ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు.

సూపర్ సిక్స్ పథకాలకు నిధులేవి?

హామీల అమలులో నిర్లక్ష్యం, నీరుగార్చిన బడ్జెట్-రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు నిధులు ప్రకటించకపోవడం, హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బడ్జెట్‌లో ప్రజలకిచ్చిన హామీల అమలుకోసం నిధులు కేటాయించక పోవడంలో ప్రజలు ఈ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని అన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న మహిళకు నెలకు రూ.1500ఇస్తామని చెప్పిన హామీ ఏమయిందన్నారు. ఆడబిడ్డ నిధి హుళక్కే అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి లేదని, 50సంవత్సరాలకే పిన్షన్లు అని ఆటకెక్కించారు అని పేర్కొన్నారు. రైతులకు రూ.26వేలు ఎక్కడన్నారు. దీపం పథకానికి ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు ఎక్కడా అని ప్రశ్నించారు. తల్లికి వందనం లేదు, ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు వెంకట సుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, ముని వంశీధర్‌రెడ్డి, మన్నే సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వీరులకు ఎమ్మార్పీఎస్ జోహార్లు

విశాలాంధ్ర- పులివెందుల: శనివారం స్థానిక జయమ్మ కాంప్లెక్స్ లో మేఫ్ ఆఫీసు నందు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన ఉద్యమ వీరులకు జోహార్లు అర్పించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నాయకులు. పులివెం దుల నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ మేఫ్, ఎం ఎస్ పి, వి ఎస్ పి ఎస్ కార్యకర్తలు , ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యమ వీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పైర్ రామకృష్ణ, కోళ్ల భాస్కర, శ్రీనివాస పిల్లై, కత్తి శ్రీనివాసులు, గంగులయ్య ఉత్తమ రాజు, కృష్ణమూర్తి, ఎర్రబల్లి రవీంద్ర, సూర్యనారాయణ, గోపాల్, హరి ప్రసాద్, రామసుబ్బయ్య, హరి, అడవి రాముడు, కంబటి రవీంద్ర, గంగాధర, సాకే రామచంద్ర, .రవి, బి మనోహర, మునీంద్ర, ముని బాబు, టి శీను, సాకేత్ చేతన్ కుమార్, బి మునయ్య, ఈశ్వరచంద్ర పాల్గొని వీరితోపాటు (ఉత్తరాసోత్,గ్రామం, గోరఖ్ పూర్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం), పాల్గొని జోహార్లు అర్పించడం జరిగింది.

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

పీలేరు ప్రభుత్వ ఖాజి సయ్యద్ నవాజుద్దీన్

విశాలాంధ్ర- పీలేరు :-పీలేరు లొ శనివారం ఆకాశం లో నెలవంక కన్పించిదని,ఆదివారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు ఉండవచ్చునని పీలేరు ప్రభుత్వ ఖాజీ సయ్యద్ నవాజుద్దీన్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు.ఆదివారం తెల్లవారుజామున 5.10 నిమిషాలకు సహేరి సమయం ముగుస్తుందని, సాయంత్రం 6.27 నిమిషాలకు ఇఫ్తార్ సమయం ముగుస్తుందని ముస్లింలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకొని,ప్రతి ఒక్కరూ ఉపవాసాలు ఉండి అల్లా కరుణ కటక్షాలను పొందాలని ఆయన కోరారు.

ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట: అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం గల ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవనం సమావేశపు హాలులో... టీటీడీ ఈవో జే. శ్యామల రావు, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే ఏప్రిల్ 6వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 11వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉన్నందున.. పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు అత్యంత ప్రముఖులు, ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీతారాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే మంత్రులు, ఇతర ప్రముఖులకు బస సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రైతు సంఘం(ఏఐకేఎస్) జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

రైతు సంఘం జాతీయ సమితి సభ్యులు గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రైతు సంఘం జిల్లా సమితి సమావేశం కడప నగరం రైతు సంఘం ఆఫీసులో జిల్లా అధ్యక్షులు ఎం.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జాతీయ సమితి సభ్యులు గాలి చంద్ర మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగు జాతీయ మహాసభలు ప్రత్యేకతతో కూడుకున్నవని ఏప్రిల్ 15, 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం నాగపట్నం నగరంలో జరుగుతా ఉన్నాయని, తమిళనాడు రాష్ట్రం మన పక్క రాష్ట్రమే కనుక జిల్లా నుండి పెద్ద సంఖ్యలో జిల్లా రైతు సంఘం నాయకత్వం, జిల్లాలోని రైతులు మహాసభలకు హాజరై జయప్రదం చేయాలని, ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యంగా మద్దతు ధర, స్వామినాథన్ కమిషన్ సిఫార్సు లు అమలు, రైతాంగ వ్యతిరేక మూడు నల్ల చట్టాలు రద్దు, దేశవ్యాప్త రైతుల రుణమాఫీ, పీఎం కిసాన్ నిధుల పెంపు తదితర రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రధాన అంశాలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ఈ జాతీయ మహాసభలో తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు లక్షల కోట్లు పైబడిన బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, వెనుకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాలలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు మరిముఖ్యంగా మన జిల్లాలో రాజోలి ప్రాజెక్టు నిర్మాణమునకు, తెలుగు గంగ, సర్వరాయ సాగర్, వామి కొండ రిజర్వాయర్ల పరిధిలో పంట కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గ కరమైన విషయమని, నిత్యం కరువులతో సహజీవనం చేస్తున్న రైతులు మరో పోరాటానికి సిద్ధమైతే తప్ప జిల్లాలో అయితే నేమి, ఈ రాష్ట్రంలో అయితే నేమి పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణము, పంట కాలువల నిర్మాణము జరగదని, పాలక ప్రభుత్వాలు ఈ విధంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉంటే రైతు సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు టి. మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చిలుముగారి పెద్ద పుల్లయ్య, టి. రామ్మోహన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు ఈ. బాల చంద్రయ్య, పి. చంద్రశేఖర్ రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గోశెట్టి రామ్మూర్తి, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు, నాగిరెడ్డి, గురవయ్య, పకీరప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

లైబ్రరీ సెస్స్ బకాయిలు చెల్లించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసి పాలిటీలు రూ.266 కోట్ల రూపాయల లైబ్రరీ సెస్స్ బకాయిలు జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మంగళగిరిలోని సి.అనురాధ మెంబెర్ సెక్రెటరీ,ఆంధ్రప్రదేశ్ ప్రాపర్టీ టాక్స్ బోర్డు డైరెక్టర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వారికి రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం వినతిపత్రం ఇచ్చారు. మునిసిపల్ కార్పొరేషనలు, మునిసిపాలిటీలు ప్రజల నుండి ఆస్థి పన్నులో లైబ్రరీ సెస్స్ క్రింద రూపాయికి 8 పైసలు వసూలు చేస్తున్నారు. వసూలు అయిన మొత్తం ఆయా జిల్లా గ్రంథాలయ సంస్థల నిధులకు ప్రతి నెల 15 తేదిన జమ చేయవలసి ఉన్న కూడా జమ చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా రూ.266 కోట్ల బకాయిలు ఉన్నాయని డైరెక్టర్‌కు వివరించారు. మీరు చెప్పిన విషయాలను కమీషనర్ అఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి వివరించి సమస్యను పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ జి.కె.వర్మ, అనతపురం జిల్లా అధ్యక్షులు కె.జయరాం, కృష్ణ జిల్లా అద్యక్ష,ప్రధాన కార్యదర్శి కృపానందం,చిన్న రాజ,చిత్తూరు జిల్లా అధ్యక్షులు టి.రవీంద్ర బాబు,ఆమరనాథ్,మురళి, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

వైభవంగా బండలాగుడు పోటీలు

మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గంగమ్మ జాతరలో ఏర్పాటుచేసిన బండలాగుడు పోటీలను శనివారం రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ జాతరలో బండలాగుడు పోటీలు ప్రాచీన సాంప్రదాయమని ఈ సాంప్రదాయాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఎద్దులతో బండలాగుడు పోటీలను ఉత్సాహంగా ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.1 లక్ష, రెండో బహుమతి రూ.80000, మూడో బహుమతి రూ. 60000, నాలుగో బహుమతి రూ. 40,000 గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నారు. ఈ బండలాగుడు పోటీలకు వందలాది మంది ప్రజలు తిలకించేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.